స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 18 2-5-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

స్మైల్ దంత వైద్యశాల
సూపర్ స్పెషాలిటీ
ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర, రమేష్‌రెడ్డి నగర్, నెల్లూరు - 524003.
- కేవలం ఒకే ఒక్క రోజులో స్మైల్ డిజైనింగ్
- ఒక్క రోజులో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట
- ఒక్కరోజులో Teeth Whitening
- ఒక్కరోజులో పళ్ళ సెట్లు అమర్చుట
Ph : 0861 : 2330949, 2344693, 9246434447



a ... hotel with 5 star comforts
D.R. UTTHAMA ★★★ HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

## మెజార్టీ రాకుంటే ముఖం చూపొద్దు!

తెలంగాణాలో జరిగే ఉప ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకొంటున్నాడు ముఖ్యమంత్రి వైఎస్. అది సహజం. తప్పనిసరి కూడా. రేపటి ఎన్నికల పుస్తకానికి పీఠిక వలె వచ్చిపడ్డాయి ఉప ఎన్నికలు. మూడోవంతు తెలంగాణాలో జరుగుతున్నాయి. వీటిలో కనీసం ఆరేడు ఎమ్మెల్యే సీట్లు, కనీసం ఒక్క ఎమ్పీ స్థానం అయినా గెల్చుకోకుంటే, తెలంగాణాలో కాంగ్రెస్ పని ఖాళీ అనే ప్రచారం జరిగిపోతుంది. 119 స్థానాలున్న ప్రాంతంలో కాలు పెట్టే చోటు లేదనే అభిప్రాయం ఏర్పడితే, తతిమా చోట్ల కాంగ్రెస్ వాదుల మనోస్థైర్యం ఎంతగా దెబ్బ తినిపోతుందో వర్ణించలేము. అది చాలా ప్రమాదకరం. అసలుకే మోసం వస్తుంది. అందువల్లననే

**తెలంగాణా కాంగ్రెస్ నాయలకు సిఎం హెచ్చరిక**

ఈ ఉప ఎన్నికల మీద తన శక్తి యుక్తులన్నిటినీ వినియోగిస్తున్నాడు ముఖ్యమంత్రి.

తెల్లవారి నాలుగు గంటల నుంచి ఉపఎన్నికలు జరిగే నియోజకవర్గాలలోని చిన్నపాటి నాయకులకు కూడా సిఎం పేషీ నుంచి ఫోన్‌కాల్స్ వెళ్తున్నాయి. జడ్పీటిసి సభ్యులతో నేరుగా మాట్లాడుతున్నారు. మీకేమి కావాలో అడగండి, ఏ పని కావాలన్నా వచ్చి చేయించుకుని పోండి, ఎంత డబ్బు అవసరమైనా మొగమాట పడకుండా చెప్పండి, మీ మీ ప్రాంతాలలో నాకు మెజార్టీ కావాలని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్తున్నాడు.

మరొకప్రక్క గత నాలుగేళ్లలో తన అనుచరులుగా చెప్పుకుని తిరుగుతూ, ప్రభుత్వంలో పదవులు, పనులు పొందిన వారి మీద విపరీతమైన వత్తిడి తెస్తున్నారాయన. ఇంతకాలం మీరు కోరిన పనులల్లా చేశాను, ఇప్పుడు నాకు ఓట్లు కావాలి, అవి ఎట్లా తెస్తారో నాకు తెలియదు, మీ ప్రాంతంలో కాంగ్రెస్‌కు మెజార్టీ రాకుంటే, ఇక నాకు మీ ముఖం కూడా చూపించవద్దని తెగేసి చెప్తున్నాడు.

వేములవాడ దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ ఆడి శ్రీనివాస్‌కు ఈ అనుభవమే ఎదురైంది. ఆయనది సిరిసిల్ల నియోజకవర్గం. కరీంనగర్ లోక్‌సభ పరిధిలోకి వస్తుందది. గతంలో అక్కడ కెసిఆర్‌కు 39వేల మెజార్టీ వచ్చింది. నాలుగైదు రోజుల క్రితం ఏదో పని మీద ముఖ్యమంత్రిని కలిశాడు శ్రీనివాస్. ఉప ఎన్నికలలో పరిస్థితి ఎట్లా వుందని యధాలాపంగా ఆరా తీశాడట. దానికి శ్రీనివాస్, తెలంగాణా

తొరవ 14వ పేజీలో

## సిఎం కార్యదర్శి చెప్పిపోయాడట!

ముఖ్యమంత్రి వైఎస్ నెల్లూరు వచ్చిన సందర్భంగా ఆయన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి మేయర్ తొలగింపు మూడు నాలుగు రోజులలో జరిగిపోతుందని చెప్పి పోయాడని ఒక వార్త ప్రచారంలో వుంది. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆయనకు నెల్లూరులో ఆతిథ్యం ఇచ్చారు. ఆ సందర్భంగా మాటల ప్రస్తావనలో మేయర్ విషయం వచ్చినప్పుడు, ముఖ్యమంత్రికి అది ఇష్టం లేదని, అయితే వివేకానందరెడ్డి ఒత్తిడి వల్ల, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి కూడా సిఫార్సు చేయడం వల్ల, మేయర్‌ను తొలగించక తప్పదం లేదని, మూడు నాలుగు రోజులలోనే ఉత్తర్వులు వెలువడుతాయని చెప్పాడట. సిఎం కార్యదర్శి నోట వచ్చిన మాట కాబట్టి, అది నూటికి నూరు పాళ్లు నిజమని నమ్ముతున్నారు కాంగ్రెస్ కార్పొరేటర్లు.

## కృష్ణపరమాత్మగా పనబాక లక్ష్మి!

కౌరవ సభలో ద్రౌపదిని పరాభవించిన దుశ్శాసనుల వలె, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఆయన అనుచర కార్పొరేటర్లు ప్రవర్తిస్తున్నా జిల్లాలోని కాంగ్రెస్ పెద్దలెవరూ నోరెత్తి మాట్లాడలేక పోతున్నారు. ధృతరాష్ట్రుడి మాదిరి నలిగిపోతున్నారు. కానీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి ఒక్కరే కృష్ణ పరమాత్మ వలె మేయర్ రక్షణకు వస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పెద్దలందరూ మగతనం చచ్చిన నపుంసకులై పోయిన సమయంలో, నిజమైన మగతనం తనకు మాత్రమే వుందని నిరూపిస్తున్నారామె. మేయర్‌కు సానుభూతిగా ఇటు హైదరాబాద్‌లో కానీ, అటు ఢిల్లీలో కానీ మాట్లాడుతున్న ఏకైక కాంగ్రెస్ నేత ఆమెగానే కన్పడుతున్నారు. ఆనం సోదరులతో తనకు పేచీ లేపీ లేకపోయినా, వారితో సయోధ్యత వున్నా, సాటి మహిళగా జరుగుతున్న దౌష్ట్యాలను ఓర్చుకోలేక నిజం మాట్లాడుతున్నారామె. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తలందరూ ఆమెకు అభినందనలు తెల్పుతున్నారు.

SANKAR
Auto Mall
TAFE
SKF
Your's Sankar 98490 48384
Opp : Town Hall, Nellore.

## నా పేరు వాడితే తోలుతీస్తా!

ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డికి అనుచరులు ఎక్కువ. తన దగ్గరకు ఎవరు వచ్చినా సాదరంగా పలకరించడం, వారడిగిన పని కాదనకుండా చేసి పెట్టడం ఆయన సంస్కారం. అయితే కొంత మంది దీన్ని దుర్వినియోగం చేయడం ఒక అలవాటుగా మారింది. హైదరాబాద్‌లో ప్రతి చిన్నదానికి మేము ముఖ్యమంత్రి మనుషులమని చెప్పుకోవడం, అధికారుల మీద వత్తిడి తేవడం ఆనవాయితీగా మారింది. దొమ్మాట నియోజకవర్గానికి చెందిన సోమశేఖరరెడ్డి అనే కాంగ్రెస్ వాది, ఇదేపని చేశాడట. ఇటీవలనే తన కుమారుడి పెళ్లి హైటెక్స్‌లో ఘనంగా జరిపించాడు. దానికి ముఖ్యమంత్రి కూడా హాజరైనాడు. తన వారనుకునే వారందరి పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యాలకు హాజరు కావడం ఆయన మంచితనం. అయితే సోమశేఖరరెడ్డి హైటెక్స్ నిర్వాహకులకు బాడుగ కోసం ఇచ్చిన 12లక్షల రూపాయల చెక్కు చెల్లలేదు. అదేమని వారడిగితే, నేను సిఎం మనిషిని, నన్నే డబ్బడుగుతారా అని దౌర్జన్యం చేశాడట. వారు నేరుగా

తొరవ 14వ పేజీలో


ప్రారంభోత్సవ సందర్భముగా బంగారంపై స్పెషల్ ఆఫర్
సవరకు రూ॥ 600/- తగ్గింపు
గ్రాముకు రూ॥ 75/- తగ్గింపు
డైమండ్స్‌పై 10% తగ్గింపు
65 సవర్ల బంగారు బహుమతులు
మీ సొంతం చేసుకోండి. ప్రతి రూ॥4000/- కొనుగోలుపై ఒక లక్కీడ్రా కూపన్ పొందండి
డైలీ డ్రా నందు ప్రతిరోజు ఒక లక్కీ విజేతకు
2 సవర్ల బంగారు నక్లెస్ బహుమతి, మే 11న జరుగు
బంపర్ డ్రాలో 25 సవర్ల వడ్డాణం బహుమతిగా గెలుచుకోండి
గోల్డ్ ప్యాలెస్
100% BIS 916 HALLMARK SHOW ROOM
రాజ్ రాజేంద్ర టవర్స్, 23/971-1, ఆచారివీధి,
హోటల్ శివం ఎదురుగా, జిల్లా పరిషత్ సెంటర్, నెల్లూరు.
ఈ అవకాశం ఏప్రిల్ 21 నుండి మే 11 వ తేది వరకు మాత్రమే

స్థాపితం: 1949 ఫోన్: 2329622
కళ్యాణ-శుభకార్యములకు విచ్చేయండి!
కంచి, ధర్మవరం, వెంకటగిరి మరియు ఫ్యాన్సీ చీరలు సరసమైన ధరలకు...
మోహిని స్టోర్స్
ట్రంక్‌రోడ్డు - నెల్లూరు.

నెల్లూరీయుల జ్ఞానతృష్ణకు సౌందర్యదృష్టికి ఒక చక్కటి నెలవు
ప్రభవ
ఫోన్: 2323167, 2329567
పుస్తకాలు కళ హస్తకళ సంగీతం చేనేత బొమ్మలు కానుకలు



సీతారాంసాగర్ ప్రాజెక్ట్ శిలాఫలకం వద్ద సిఎం.



సిఎం ప్రారంభించిన రాజీవ్‌గృహకల్ప భవన సముదాయం.



డిఇఓ ఆఫీసుకు సిఎం రిబ్బన్ కత్తిరింపు.



రామలింగాపురం వద్ద బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం.

# రాజకీయ నాయకుల మాటల్లో విశ్వసనీయత లేదు!

## ఆనం వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ సభలో సిఎంనోట పచ్చినిజం

నెల్లూరు రామలింగాపురం సెంటర్‌లో ఏర్పాటు చేసిన మాజీ మంత్రి ఆనం వెంకటరెడ్డి కాంస్యవిగ్రహాన్ని ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 29తేది సాయంత్రం ఆవిష్కరించారు. అంతకు ముందు రాజీవ్‌గృహకల్ప, డిఇవో నూతన కార్యాలయం ప్రారంభోత్సవం, పెన్నా బ్యారేజ్ శంకుస్థాపనల అనంతరం రామలింగాపురం సెంటర్‌కు చేరుకొన్న ముఖ్యమంత్రి విగ్రహాన్ని ఆవిష్కరించి, బహిరంగ సభలో మాట్లాడారు. వెంకటరెడ్డి పెద్దగా నాకు తెలియదు కానీ రాజకీయాలలో నీతి, నిజాయితీలకు నిబద్ధతకు నిలువెత్తురూపంగా చెప్పుకొనేవారు. ఎసి సుబ్బారెడ్డి తర్వాత అంతటి మహానాయకుడు వెంకటరెడ్డి. కానీ ప్రస్తుతం రాజకీయాలలో విశ్వసనీయత కొరవడింది. పాతతరం నాయకులకు, ఇప్పటి నాయకులకు ఎంతో తేడా ఉంది. చెప్పిన మాట మీద



నిలబడక పోవడం అనేది నేడు అలవాటుగా మారింది. ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు దీనికి ఒక ఉదాహరణ. పేదప్రజానీకానికి మా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను చూసి నేను అధికారంలోకి వస్తే అవన్నీ చేస్తామంటున్నారు. తొమ్మిదేళ్లు రాష్ట్రాన్ని పాలించినపుడు రాని ఆలోచన ఆయనకు ఇప్పుడు వచ్చింది. పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచాడు, చివరకు ఎన్‌టిరామారావు పేదల కోసం ప్రవేశపెట్టిన కిలో రెండురూపాయల బియ్యం పథకాన్ని, మద్యపాన నిషేధాన్ని తుంగలో తొక్కాడు. ఇప్పుడేమో కాంగ్రెస్ పార్టీ తెలుగు దేశం పథకాలను హైజాక్ చేస్తున్నాదనడం ఎంతవరకు సమంజసం. గతంలో ఇదే పెద్ద మనిషి మేము ఉచిత కరెంటు ఇస్తామన్నప్పుడు కరెంటు తీగలు కేవలం గుడ్డలు ఆరేసుకొనేందుకు మాత్రమే పనికివస్తాయని వ్యాఖ్యానించారు. చంద్రబాబుది రెండునాల్కల ధోరణి; ఆయన తీరు ఎలా ఉందంటే 'అమ్మకు అన్నం పెట్టనివాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తానన్నట్లుగా' వుందని తెలుగు దేశం అధినేతను తీవ్రంగా దుయ్యబట్టారు. తమ తండ్రి ఆనం వెంకటరెడ్డి చూపిన బాటలో, ఆయన ఆశయాలకు అనుగుణంగా నీతి, నిజాయితీలతో పనిచేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పుకొన్నారు. మహిళా మంత్రి రాజ్యలక్ష్మమ్మ మాట్లాడుతూ ఆలస్యంగానైనా వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. అల్లూరు ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి వెంకటరెడ్డితో తనకు గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకొన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, మాదాసు గంగాధరం, నాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓ చిన్నారి సిఎం వేషధారణతో ఉండటాన్ని గమనించిన ముఖ్యమంత్రి తన వద్దకు పిలిచి కూర్చోబెట్టుకొని శాలువాకప్పి పంపడం సభలో అందర్నీ ఆకర్షించింది.

# కార్యాలయం మారింది... మీరు మారండి

## డిఇఓ ఆఫీసు ఉద్యోగులకు రాజ్యలక్ష్మమ్మ ఉద్బోధ.

జిల్లా విద్యాశాఖకు నూతన భవనం ఏర్పడింది. గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగస్తుల కలైనటువంటి కార్యాలయ సొంతభవనం ఎట్టకేలకు సాకారమైంది. దర్గామిట్ట, టిబి ఆసుపత్రి ఆవరణలో ఒకవైపు దీనిని నిర్మించారు. ఏప్రిల్ 29న నెల్లూరు నగరానికి విచ్చేసిన ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతులమీదుగా ఈ విద్యాశాఖ భవన సముదాయం ప్రారంభోత్సవం జరిగింది. దైబ్బై ఐదు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈభవనంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంతోపాటుగా రాజీవ్ విద్యామిషన్ కార్యాలయాన్ని ఇక్కడే ఏర్పాటు చేశారు. ఈ నూతన భవన నిర్మాణానికి 2005 సంవత్సరంలో అప్పటి విద్యాశాఖ మంత్రిగా వుండిన ఇప్పటి స్త్రీ శిశుసంక్షేమశాఖ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మమ్మ విద్యాశాఖ కార్యాలయ సిబ్బందిని ఉద్దేశించి ఒక మాట అన్నారు. నూతన భవనం ఏర్పడబోతోంది, ఇక్కడకు వచ్చేటప్పుడైనా విద్యాశాఖ కార్యాలయంలోని అవినీతిపరులుగా పేరుబడ్డ సిబ్బంది తమలోని కల్మషాన్ని, మురికిని వదిలించుకొని స్వచ్ఛమైన మనసుతో రావాలని కోరారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవం జరుపుకొన్న క్రొత్త భవనంలోకి వచ్చే ముందైనా అవినీతి చక్రవర్తులుగా పేరుగడించిన అధికారులు, సిబ్బంది లంచాల గడ్డిమేయడం మాని నీతి, నిజాయితీలతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చూద్దాం వీరు మారతారో లేదో?

# పేదలను లక్షాధికారులను చేశాం

## రాజీవ్‌గృహకల్ప ప్రారంభోత్సవంలో సిఎం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 29తేది జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఉదయగిరికి విచ్చేసిన ముఖ్యమంత్రి సాయంత్రం 6.15 గంటలకు నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌కు చేరుకొన్నారు. అక్కడ నుంచి ఇరుగాళమ్మ దేవస్థానం వద్ద రాజీవ్ గృహకల్ప పథకం క్రింద పేదలకు నిర్మించిన భవన సముదాయాలను ప్రారంభించారు. ఆ ఆవరణలోనే ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఇళ్లులేని పేదవారు ఉండ రాదన్న ఉద్దేశ్యంతో అందరికీ ఇళ్లు నిర్మించిస్తున్నాం. బాడుగ కట్టలేక అవస్థలు పడేవారిని దష్టిలో పెట్టుకొని రాజీవ్ గృహకల్ప పథకాన్ని ప్రవేశపెట్టాం. ఒక్కో ఇంటి నిర్మాణానికి 2లక్షల రూపాయలు ఖర్చు చేశాం. దీంతో మీరంతా లక్షాధికారులయ్యారని లబ్ధిదారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పేదప్రజలకు పలు పథకాలు అమలు చేస్తున్నాం, మేము చేపడుతున్న పథకాలు విజయవంతం అయ్యేలా అందరూ ఆశీర్వదించాలని కోరారు. 704 మంది లబ్ధిదారులకు ఇక్కడ గృహవసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానందరెడ్డి, నెలవల సుబ్రమణ్యం, పట్రా ప్రకాశరావు, శాసనమండలి సభ్యుడు బూదాటి రాధయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ సేవలు ఘనం

జిల్లాలో పలు స్వచ్ఛంద సంస్థలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. సమాజానికి, పేదవారికి నిజంగా సహాయ సహకారాలు అందించే నిఖార్సయిన స్వచ్ఛంద సంస్థలు కొన్ని మాత్రమే వుంటాయి. అలాంటి వాటిలో చెప్పుకోదగినవి నవజీవన్. సునామీ సంభవించిన నాటి నుంచి తోటపల్లిగూడూరు మండలంలోని తీరప్రాంతాలలో గిరిజ

**తోటపల్లిగూడూరులో స్వచ్ఛంద సంస్థ తీరిది**

నాభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నది నవజీవన్ సంస్థ. గృహాలు నిర్మించి ఇవ్వడమేగాక, ఇందిరమ్మ గృహ నిర్మాణాలలో ప్రభుత్వానికి చేదోడు వాదోడుగా వుంటున్నది. దాదాపుగా 200కు పైగా నాణ్యమైన గృహాలు కట్టించి ఇవ్వడంలో తన ప్రతిభను చాటి చెప్పింది. వెంకన్నపాళెం ఎస్టీకాలనీలో 50, గిరిజన కాలనీలో 35, కొత్త పట్టపుపాళెంలో 49, రాజీవ్‌నగర్‌లో 40, పొట్ల

తరువ 14వ పేజీలో




నెల్లూరు నగరంలోని రిక్షా కార్మికులకు ఎండను తట్టుకోను టోపీలు పంపిణీ చేస్తున్న మన పార్టీ నగర అధ్యక్షుడు సురేంద్రబాబు.

## పెళ్లకూరులో నీటికి కటకట

వేసవికాలం ప్రారంభం కావడం, ఎండలు మండిపోతుండడంతో నెల్లూరు నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడింది. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు, బంగారుపేట గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా వుంది. గత నలభై రోజులుగా రాజీవ్ టెక్నాలజీ పథకం క్రింద చేస్తున్న నీటి సరఫరా ఆగి

**జనం పాట్లు వర్ణనాతీతం**

పోయిందంటూ ఆయాగ్రామాల మహిళలు మంగళవారం ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్లి ఎంపిడిఓ ప్రమీలారాణిని నిలదీశారు. గ్రామస్తుల ఆగ్రహాన్ని గమనించిన ఆమె రెండురోజుల్లో త్రాగునీరు అందిస్తానని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు.

### ఉపాధ్యాయుల రచ్చ

సొమ్ము ఒకడిది, సోకొకడిదన్న

తరువ 14వ పేజీలో

# పనిచేయకపోయినా జీతం

హోంగార్డులంటే ఎండనక, వాననక అరకొర జీతాలతో బండచాకిరి చేసే వాళ్లను చూస్తూ వుంటాం. వీరిలో బ్రతక నేర్చిన హోంగార్డులు గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార విద్యలను ప్రదర్శిస్తూ ప్రభుత్వ ఖజానాకు చిల్లి పెడుతున్నారు. కొంతమంది హోంగార్డులకు పోలీస్ కార్యాలయం సిబ్బంది సహకరిస్తుండడంతో డ్యూటీలు చేయకుండానే జీతాలు డ్రా చేసుకొంటున్నారు. గూడూరు డివిజన్‌లో పరిశీలించినట్లయితే హోంగార్డుల పేర్లు, నంబర్లు రికార్డుల్లో వుంటాయి గానీ, మనుషులు మాత్రం వేరే వేరే ప్రాంతాల్లో ఉన్నత విద్యనభ్యసించడమో, ఇతర ఉద్యోగాలు, పనులు చేసుకొంటూ జీతం మాత్రం క్రమం తప్పకుండా తీసుకొంటున్నారు. గూడూరు డిఎస్పీ కార్యాలయంలో హోంగార్డు ప్రసాద్ (నెం.291) అనే వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా డ్యూటీ చేస్తున్నట్లు రికా

**గూడూరులో హోంగార్డులకు ఎంతీ వెసులుబాటు**

ర్డుల్లో వుంది. కానీ ఇతను హైదరాబాద్‌లో కంప్యూటర్ కోర్సు చేస్తున్నాడు. దీంతోపాటు జూబ్లీహిల్స్ ప్రాంతంలోని కాల్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. గూడూరు డిఎస్పీ కార్యాలయంలోని ఇతర హోంగార్డులు, ప్రసాద్ అనే వ్యక్తిని చూసి ఎరగరంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ అక్రమ వ్యవహారంలో డిఎస్పీ క్యాంప్ క్లర్క్ విజయకుమార్ హస్తముంది. గతంలో ఎస్పీ శ్రీనివాసరెడ్డి దగ్గర పని చేసిన విజయకుమార్ ఒక కానిస్టేబుల్ మీద దౌర్జన్యం చేయడంతో అక్కడ నుంచి బదలీ చేశారు. ఇప్పుడు డిఎస్పీ కార్యాలయంలో తిష్ట వేసిన ఆయన ఇలాంటి హోమ్‌గార్డులకు అండగా వుంటూ అవినీతికి పాల్పడుతున్నాడు. ఎస్పీ గారు ఈ వ్యవహారమై లోతుగా విచారించినట్లయితే వీరి బండారం బట్టబయలు అవుతుంది.



నెల్లూరు గాంధీనగర్ సాయిబాబా మందిరంలో జరిగిన ప్రత్యేక పూజల్లో మందిరం ఛైర్మన్ మన్నెం అమరనాథరెడ్డి.



గూడూరు సహాయ కార్మిక కమీషనర్ ఇ.రఘురామయ్య కుమార్తె ఇ.ఆర్.క్రాంతి బిటెక్, వినోద్ కృష్ణన్ ఎంటెక్‌ల వివాహం ఏప్రెల్ 18తేది త్రిసూర్‌లో ఘనంగా జరిగింది.

## పొదలకూరులో నకిలీ కరెన్సీ

పొదలకూరు మండలంలో దొంగనోట్ల చలామణి ఎక్కువగా వుంది. చిన్న చిన్న బంకుల మొదలు ప్రతిచోట, ఎక్కడో దగ్గర దొంగనోట్లు బయట పడుతున్నాయి. దొంగనోట్లు చలామణిలో వున్నాయని తెలిసినా పోలీసులు గమ్మునుండడంతో నకిలీ నోట్ల వ్యాపారం చేసేవారు పేట్రేగి పోతున్నారు. మొన్న పొదలకూరు స్టేట్ బ్యాంకులో సుధాకర్ అనే వ్యక్తి 58వేలు డిపాజిట్ చేయబోగా అందులో దొంగనోట్లు వున్నాయని గమనించిన క్యాషియర్, బ్యాంకు మేనేజర్‌కు సమాచారం అందించింది. నోట్లను పరిశీలించగా 45వేల రూపాయలు విలువచేసే వేయి రూపాయల నోట్లు నకిలీవని తేలింది. పోలీసులు

**అన్నీ వెయ్యి నోట్లే సుమా**

విచారణ చేపట్టగా నరసింహ కండ్రిగలోని సుభాన్ అనే వ్యక్తి తన వద్ద వున్న మేకలను అమ్మగా చెన్నైకు చెందిన వారు వాటిని కొనుగోలు చేసి లక్షా అరవై వేలు ఇచ్చారు. దీనిలో బాకీదారులకు పంచగా సుధాకర్ వారిలో ఒకడు. మిగతా నగదు చలామణిలోకి వెళ్లడంతో జనం భయపడి పోతున్నారు. వెయ్యి రూపాయల నోట్లను చూస్తే

తరువ 14వ పేజీలో

## చేజర్లలో గాడితప్పిన ఉపాధి హామి

పేదవారిని ఆదుకొనేందుకు జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా ప్రభుత్వం ఉపాధిహామీ పథకం చాలాచోట్ల అధికార పార్టీ నాయకులు, అనుచరులు ప్రక్కదారి పట్టించిన విషయం తెలిసిందే. సోషల్ ఆడిట్ అధికారుల తనిఖీలో ఈ పథకంలో జరిగిన అవకతవకలు బట్టబయలు కావడంతో మొట్టికాయలు వేశారు. చేజర్ల మండలంలో 1.76కోట్ల రూపాయలను కూలీలకు పంచగా, అందులో 20 లక్షలకు లెక్కాపక్కా లేదు. ఆరుగురు తాత్కాలిక సిబ్బందిని తొలగించి క్రిమినల్ కేసులకు రంగం సిద్ధం చేస్తున్నారు. తోటపల్లి గూడూరు మండలంలో 22 గ్రామ పంచాయితీలకుగానూ 6,432 జాబ్ కార్డుల ద్వారా

**నేతలే స్వాహారాయుళ్లు**

266 పనులకు 1.93 కోట్లతో అంచనా రూపొందించారు. దీనిలో సౌత్‌ఆములూరు, కోడూరు మేజర్ పంచాయితీలో నిధులు ప్రక్కదారి పట్టాయి. నరుకూరులోనూ ఇదే తీరు. మస్టర్లలో అవకతవకలు, కొన్నిచోట్ల రెండుసార్లు చెల్లింపులు జరిగి వున్నాయి. దీనిపై ఆడిట్ అధికార్లు నిలదీయుగా జాఫర్‌సాహెబ్ డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ సురేంద్రరెడ్డి,

తరువ 14వ పేజీలో



తమ సమస్యలను పరిష్కరించాలంటూ నెల్లూరులో ర్యాలీ చేస్తున్న ఏపి మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటేటివ్స్ యూనియన్ సభ్యులు.



# కూల్ డ్రింకులు తాగొద్దు

ఎండాకాలంలో చల్లగా వుండే పానీయాలను తీసుకొనేందుకు అందరూ మొగ్గు చూపుతారు. దాహార్తిని తీర్చుకొనేందుకు కూల్‌డ్రింక్స్‌ను ఎక్కువగా త్రాగుతారు. వివిధ రకాల కం

## జనవిజ్ఞాన వేదిక ప్రయోగాత్మక ప్రచారం

పెనీలు తయారుచేసే కూల్‌డ్రింక్స్‌కు ఎండాకాలంలో అమ్మకాలు బాగుంటాయి. చల్లగా వుంటాయని కూల్‌డ్రింక్స్‌ను తాగినట్లయితే ఆరోగ్యం దెబ్బతింటుందని జనవిజ్ఞాన వేదిక ప్రజల్లో చైతన్యం కల్గించే కార్యక్రమం చేపట్టింది. కూల్‌డ్రింక్స్‌లో పాస్ఫరిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్, కార్బోలిక్ ఆక్సైడ్, కెఫిన్ వంటి విష పదార్థాలుంటాయని, వీటిని త్రాగడం వల్ల కాలేయం, మూత్రపిండాలు, జీర్ణాశయ వ్యాధులు వచ్చే ప్రమాదం వుందని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గౌస్ బాష, వేణుగోపాల్‌లు చెబుతూ ప్రయోగాత్మకంగా వివరించి చూపుతున్నారు. ఈ సందర్భంగా వీరు థమ్స్‌అప్, స్ప్రైట్‌తో లెట్రిన్ సీట్లను, తుప్పుపట్టిన వస్తువులను శుభ్రం చేయడం చూసి జనం అవాక్కవుతున్నారు.

# ఎంప్లాయిమెంట్ ఆఫీసులో పేర్లు గల్లంతు




జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి వచ్చే అభ్యర్థులు, సిబ్బంది చెప్పే సమాచారం విని షాక్ తింటున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కంప్యూటర్లలో నమోదైవున్న పలువురు నిరుద్యోగుల వివరాలు గల్లంతయ్యాయని తెలుసుకొని ఖంగు తింటున్నారు. నెల్లూరు ఆటోనగర్‌లో వున్న ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో లక్షలాది మంది నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేయించుకొని వున్నారు. రెన్యువల్స్ కోసం పలువురు నిత్యం కార్యాలయానికి వస్తూ వుంటారు. 2005 సంవత్సరం జనవరి, ఫిబ్రవరి నెలల్లో నమోదు చేయించు కొన్న అభ్యర్థుల వివరాలు కన్పడడం లేదని కార్యాలయ సిబ్బందే చెబుతుండడంతో అభ్యర్థులు విస్తుపోతున్నారు. 700 మంది పేర్లు మాత్రమే కనపడటం లేదని సిబ్బంది చెబుతున్నా ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే వుందని సమాచారం. విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ వల్ల వివరాలు పోతే తామేమి చేస్తామని

## నిరుద్యోగుల లబోదిబో

సిబ్బంది దబాయిస్తున్నారని నిరుద్యోగులు వాపోతున్నారు.

## కార్పొరేట్ కళాశాలల హవా

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో మరోసారి కార్పొరేట్ కళాశాలల విద్యార్థులు విజయ ఢంకా మ్రోగించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇంటర్ ఉత్తీర్ణతా శాతం పెరిగింది. గత సంవత్సరం ఉత్తీర్ణత 54 శాతం అయితే, ఈ సంవత్సరం 56 శాతంగా వుంది. జిల్లాలో మొత్తం 26,753 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా వీరిలో 14,981 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది ఫలితాల్లోనూ బాలుర కంటే బాలికలదే పైచేయిగా వుంది. ఎంపిసిలో నెల్లూరు నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులు రేణుక, సింధులు 470, 446 మార్కులు సాధించి ఇటు జిల్లాలోనూ, అటు రాష్ట్రస్థాయిలోనూ ప్రథములుగా నిలిచారు. బైపిసిలోనూ

తరువ 14వ పేజీలో

# డ్యూటీ చేయని డాక్టర్లు!



పెద్దాస్పత్రిలో డాక్టర్ల కోసం రోగుల నిరీక్షణ. ఇన్‌సెట్‌లో ఖాళీగా వున్న డాక్టర్ కుర్చీ

జిల్లా ప్రభుత్వాసుపత్రిలో నిరుపేదలకు వైద్య సదుపాయాలు అందడం లేదు. ఆసుపత్రిలో విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు "ప్రయివేటు" వైద్య సేవల్లో మునిగి తేలుతూ ప్రభుత్వ విధులకు డుమ్మా కొడుతున్నారు. దీంతో వైద్యం కోసం వచ్చిన రోగులు గంటల తరబడి డాక్టర్లకోసం ఎదురుచూడాల్సిన

## రోగుల ఇబ్బందులు వర్ణనాతీతం

దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఉదయం 9.30 గంటలకే డాక్టర్లు విధులకు హాజరు కావాలి. అన్ని ఓ.పి విభాగాల్లో రోగులను పరీక్షించి వారికి అవసరమైన మందులు పంపిణీ చేయాలి. అయితే ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహించే అన్ని విభాగాల డాక్టర్లు వారి నివాసాల వద్ద ప్రయివేటు ప్రాక్టీస్ నిర్వహించేవాళ్లే. ముందుగా ప్రయివేటు ప్రాక్టీస్ పూర్తిచేసుకొన్న తర్వాతనే ప్రభుత్వ విధులకు హాజరు కావడం వల్ల రోగులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. కొన్ని విభాగాలను పర్యవేక్షించే డాక్టర్లు అసలు డ్యూటీకి వస్తారా? లేదా? అనే విషయం కూడా తెలియని పరిస్థితులున్నాయి. వైద్యం కోసం వచ్చిన రోగులు గంటల తరబడి నిరీక్షించలేక నీరసించిపోతున్నారు.

రోగ నిర్ధారణకు సంబంధించి రక్తం, మూత్రం, బి.పి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి సకాలంలో రిపోర్టులు ఇవ్వడం లేదు. రిపోర్టుల కోసం రెండు, మూడు రోజులు ఆసుపత్రి చుట్టూ తిరగాల్సి వస్తుందంటూ రోగులు వాపోతున్నారు. మరికొన్ని సందర్భా

తరువ 14వ పేజీలో




# విగ్రహాల ఏర్పాటులో ఇబ్బందులు

నెల్లూరు నగరంలో రోడ్లన్నీ ఇరుకుగానే వుంటాయి. రోడ్ల విస్తరణ పనులు చేపట్టకుండానే మన పాలకులు నాయకుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతున్నారు.

ఇప్పటికే వేదాయపాళెం, అయ్యప్పగుడి, మినీ బైపాస్‌రోడ్డుల్లో నాయకుల విగ్రహాల ఏర్పాటుకు సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసలే ఇరుకుగా వుండి, వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా వున్న రోడ్ల కూడళ్ల విగ్రహాలు ఏర్పాటు చేయనుండడంతో భవిష్యత్తులో రాకపోకలకు మరింత అంతరాయం ఏర్పడే అవకాశం వుంటుంది.

రెండేళ్ల క్రితం నగరంలో రోడ్ల విస్తరణకు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. కొంత మేరకు విస్తరణ పనులు జరిగినా పలు

## భవిష్యత్‌లో ట్రాఫిక్‌కు కష్టాలు

కారణాల వల్ల విస్తరణ పనులు నిలిచిపోయాయి. తిరిగి విస్తరణ పనులు ఎప్పుడు చేపడతారో, లేదోనన్నది కూడా సందేహమే. కొత్తగా నగరంలో నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, జగజ్జీవన రామ్, నేతాజీ సుభాస్‌చంద్రబోస్, ఆనం వెంకటరెడ్డి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు.

విగ్రహాలు ఏర్పాటు చేయాలన్న సంకల్పం మంచిదే అయినా రోడ్ల విస్తరణ పనులు చేపట్టకుండా ఈ ఏర్పాట్లు చేయనుండడంపై నగర ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. విగ్రహాల ఏర్పాటుకు ఇస్తున్న ప్రాధాన్యం రోడ్ల విస్తరణలో ఇవ్వడం లేదంటున్నారు. వ్యక్తిగత, రాజకీయ లబ్ధికోసం పోటీ పడి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు మన ప్రజాప్రతినిధులు. నగరంలోని రామలింగాపురం మినీబైపాస్‌రోడ్డులలో నిత్యం

తరువ 14వ పేజీలో

# వారఫలాలు

తేది 3-5-2008 నుంచి 9-5-2008 వరకు మేషంలో రవి, శుక్రులు; వృషభంలో బుధుడు; కర్కాటకంలో కుజ,కేతువులు; ధనస్సులో గురువు; కుంభంలో రాహువు; సింహంలో శని; మీన, మేష, వృషభ, మిథునాల్లో చంద్రుడు సంచరిస్తారు.



**మేషం** (అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త అవసరం. కీళ్లనొప్పులు, బి.పి. షుగర్ వంటి బాధలకు అవకాశం ఎక్కువ. కుటుంబంలో పరస్పర అవగాహనా లోపం ఉంటుంది. తల్లి అనారోగ్యం ఆందోళనకరం. ధనాదాయ విషయాలు సాధారణం. వ్యాపారులకు భాగస్వాముల వల్ల ఇబ్బందులుండవచ్చు. వృత్తిపరులకు నూతనావకాశాలు. కుటుంబ సభ్యులకు అలసట, ఆందోళన, అనారోగ్య బాధలుంటాయి. విద్యార్థులకు మానసిక వికలత్వం.



**వృషభం** (కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశిర 1,2 పా.)

చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులేమీ ఉండకపోవచ్చు. ఆర్థిక విషయాలు చక్కగా వుంటాయి. ఎదురు చూడని ధనప్రాప్తి అవకాశాలున్నాయి. వ్యాపారులు, భాగస్వాముల విషయంలో జాగ్రత్తగా నడచుకోవాలి. పోటీలనెదుర్కొని శ్రమపడవలసి వస్తుంది. వృత్తిపరులకు అనుకోని ధనాదాయాలెక్కువ. ఉద్యోగులకు నూతన అవకాశాలు. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రాప్తి సూచితం. గృహిణులకు పరిస్థితి బాగా వుండదు.



**మిథునం** (మృగశిర 3,4 పా., ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.)

కంటి, పంటి నొప్పుల అవకాశాలెక్కువ. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు, వాగ్వివాదాలుంటాయి. పిల్లల ఆరోగ్యం కూడా ఇబ్బంది పెట్టవచ్చు. ధనాదాయ విషయంలో సాధారణంగా ఉంటుంది. స్పెక్యులేషన్ పనికిరాదు. వ్యాపారులు మెలకువగా నడుచుకోవాలి. అన్నివైపులా అడ్డంకులు, ఇబ్బందులు. ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన కాలం కాదు. ఎంత శ్రమపడినా గుర్తింపు ఉండదు. విద్యార్థులకు కొంత మేలు.



**కర్కాటకం** (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఆరోగ్య పరిస్థితి చక్కగా వుంటుంది. దూరప్రయాణాలు లాభిస్తాయి. అనుకొన్నవన్నీ సాధించుకొంటూ వస్తారు. కుటుంబంలో ప్రశాంత వాతావరణం ఉంటుంది. పరస్పర అవగాహన ఉంటుంది. ఎదురుచూసిన, రావలసిన డబ్బు చేతికందుతుంది. వృత్తిపరులు, కళాకారులు శ్రమకు తగ్గ ఫలితం పొందలేరు. ఉద్యోగినులకు మార్పు అవకాశాలు. ఇంటిలోని వారి అనారోగ్యం గృహిణులకు ఆందోళనకరం అవుతుంది.



**సింహం** (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు. మానసిక విశ్రాంతి వుండదు. కళత్ర సంబంధాలు చక్కగా వుంటాయి. శత్రుత్వం తగ్గుముఖం పడుతుంది. ఆర్థిక విషయాలు చక్కగా వుంటాయి. వివిధ మార్గాల ద్వారా ధనప్రాప్తి. ఋణాదాయం కలదు. వ్యాపారులు విస్తరణ ద్వారా లాభార్జన చేస్తారు. నూతన పెట్టుబడులకు ఆలోచన చేస్తారు. ఉద్యోగుల లక్ష్యాలు నెరవేరుతాయి. వృత్తిపరుల పేరు ప్రతిష్టలు పెరుగుతాయి.



**కన్య** (ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

ఊపిరితిత్తుల, జీర్ణకోశ వ్యాధుల బాధ కొద్దిగా వుండవచ్చు. సంతాన అనారోగ్యం ఆందోళన కల్గిస్తుంది. భార్యాభర్తల సంబంధం చక్కగా వుంటుంది. ధనాదాయానికి కొత్త మార్గాలు వెతుకుతారు. చేతినిండా డబ్బు వుంటుంది. అయినా ఖర్చులధికం. కళాకారులు, వృత్తిపరులు చక్కగా రాణిస్తారు. ఆదాయం ప్రోత్సాహకరంగా వుంటుంది. గృహిణులకు శ్రమాధిక్యత. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం.



**తుల** (చిత్త 3,4పా.,స్వాతి, విశాఖ1,2,3 పా.)

అనుకోకుండా అనారోగ్య సూచనలు. జాగ్రత్త వహించకుంటే తీవ్రమయ్యే అవకాశాలున్నాయి. పిల్లల ఆరోగ్యం కూడా ఆందోళనకరం. ధనాదాయానికి ప్రయత్నాలు జరిగినా ఖర్చులధికం. భాగస్వామ్యంలో గొడవలు వుంటాయి. అధికంగా శ్రమపడితే కానీ లాభాలు దక్కవు. పై వారి అండదండలు ఉద్యోగులకు ఉత్సాహాన్నిస్తాయి. కోరుకొన్న చోటకు మార్పు అవకాశాలు. విద్యార్థులు తమ కాలాన్ని వృథా చేస్తారు.



**వృశ్చికం** (విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆరోగ్య విషయంలో అతి జాగ్రత్త అవసరం. కుటుంబంలో మానసిక అశాంతి వుంటుంది. అభిప్రాయ భేదాలతో కుటుంబ సభ్యుల మధ్య అన్యోన్యత లోపిస్తుంది. ఎదురుచూసిన డబ్బు రాదు. ఊహించని ఖర్చులతో డబ్బుకు కట కట. వృత్తిపరులకు పోటీ ఎక్కువ. ఉద్యోగులకు శిక్ష ఎదురయ్యే సూచనలు. పైవారితో జాగ్రత్తగా మసలుకోవాలి. అవగాహనాలోపంతో గృహిణులు బాధకు గురవుతారు. విద్యార్థులకు మంచిది కాదు.



**ధనుస్సు** (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

దీర్ఘకాలిక రోగులకు తప్ప మిగిలిన వారికి ఆరోగ్య భంగావకాశాలు లేవు. కానీ ప్రమాదావకాశాలు కలవు. మానసిక ఆందోళన ఇబ్బంది పెడుతుంది. కుటుంబంలో పరస్పర సఖ్యత చక్కగా వుంటుంది. మంచి మిత్రుల సాయం అందుతుంది. ఖర్చులు అదుపులో వుండి ఆదాయం పెరుగుతుంది. తోటివారి సలహాలు చక్కగా లాభిస్తాయి. తద్వారా వ్యాపారులు ఉత్సాహంగా కానవస్తారు. ఉద్యోగులకు మంచి కాలం. రావలసినవి అందుతాయి.



**మకరం** (ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

గ్యాస్ట్రిక్ మొదలైన చిన్న బాధలతోపాటు కొందరికి బి.పి బాధ కూడా వుండవచ్చు. పరస్పర అవగాహన, ప్రేమాదరాల వల్ల కళత్ర సంబంధం చక్కగా వుంటుంది. ధనాదాయం విషయంలో లోపం వుండదు. వ్యాపారులు కొనుగోలుదారుల నాడిని పసిగట్టి లాభార్జన చేస్తారు. వృత్తిపరులకు మంచి కాలం. విద్యార్థులకు శుభకరమైన సమయం. ఉద్యోగులకు మంచి కాలం. తోటివారితో మైత్రి లాభాలు అనుభూతిలోకి వస్తాయి.



**కుంభం** (ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

ఆరోగ్యం బాగా వుంటుంది. దైవ చింతన పెంపొందించుకొంటారు. పెద్దలతో గొడవలు రావచ్చు. మిత్రులతో వాదాలకు దిగవద్దు. కళత్ర అనారోగ్యం ఆందోళనకరం. డబ్బు విషయంలో తృప్తికరంగా వుంటుంది. రావలసిన డబ్బు చేతికందుతుంది. ఇరుగుపొరుగు వారి సాయం అందుతుంది. ఉద్యోగుల, విరోధుల బెడద తప్పుతుంది. వ్యాపారులు ముందు చూపులేక నష్టపడతారు. వృత్తిపరులకు గట్టిపోటీ వుంటుంది.



**మీనం** (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆరోగ్యం చక్కగా వుంటుంది. ఇబ్బందులేమీ వుండవు. కుటుంబ సభ్యుల ఆదరం, అనురాగం లభిస్తుంది. పరస్పర సంబంధాలు చక్కగా వుంటాయి. ధనాదాయం ప్రోత్సాహకరంగా వుంటుంది. అప్పులు తీరుతాయి. భాగస్వాములు సంస్థవృద్ధికి బాగా శ్రమపడతారు. ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన కాలం. పై అధికారుల విశ్వసనీయ ఆదరం వుంటుంది. ఉద్యోగినులకు, గృహిణులకు ఆనందమైన సమయం.

## పంచాంగం

**శుభ ముహూర్తాలు**

7,8తేదీలలో వృషభలగ్నంలో ఉ.6.00 గం.ల నుంచి 7.00గం.ల వరకు

7,8తేదీలలో మీనలగ్నంలో తె.2.30 గం.ల నుంచి 4.00 వరకు

అన్ని శుభకార్యాలకు శుభముహూర్తాలున్నాయి.

5వ తేదీ రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి.

7వ తేదీ అక్షయ తదియ.

**మే తిథులు**

**చైత్ర బహుళ**

| | | | |
|---|---|---|---|
| 3 | శని | త్రయోదశి | రా.12.48గం.ల.వ |
| 4 | ఆది | చతుర్దశి | రా.9.24గం.ల.వ |
| 5 | సోమ | అమావాస్య | సా.5.40గం.ల.వ |

**వైశాఖ శుద్ధ**

| | | | |
|---|---|---|---|
| 6 | మంగళ | పాడ్యమి | మ.1.48 గం.ల.వ |
| 7 | బుధ | విదియ | ఉ.9.59 గం.ల.వ |
| 8 | గురు | తదియ | ఉ.6.25 గం.ల.వ |
| | | చవితి | తె.3.16 గం.ల.వ |
| 9 | శుక్ర | పంచమి | రా.12.49గం.ల.వ |

పి.ఎం.గోపాలాచారి,
16/1020, పొగతోట, నెల్లూరు - 1.
E-mail:maripmgg@yahoo.com

# మౌఢ్యం, కర్తరి అడ్డేనా?

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 2322345
సెల్: 94901 25878
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

సి.అనిల్‌కుమార్‌రెడ్డి — నెల్లూరు

* స్థలం కొన్నాను. చదును చేసుకోవాలి. 'మూఢం'లో ఇలాంటివి చేసుకోవచ్చా?

నిరభ్యంతరంగా చేసుకోవచ్చు. వాస్తు చూపించుకోవడం, ప్లాను సరి చేసుకోవడం, పాత నిర్మాణాలు (శిథిలాలు) తొలగించుకోవడానికి మౌఢ్యం, కర్తరి చూడాల్సిన అవసరం లేదు.

వి.సంచరితారెడ్డి — చెన్నై

* వాస్తులో 'ప్రాణాంశ' ప్రారంభాలు ఏవి? వివరణ యివ్వండి.

శంఖుస్థాపన, ద్వార ఆవిష్కరణ, కప్పు ఏర్పాటు, గృహ ప్రవేశం అన్నవి వాస్తు 'ప్రాణాంశ'లు. వీటిలో శంఖుస్థాపన, గృహప్రవేశాలు మాత్రం మౌఢ్యం, కర్తరిలో చేయకూడదు. మిగతా వాటి విషయంలో పాటింపు లేదు.

వి.జగదీశ్వరి — విజయవాడ

* ఫాల్గుణ మాసంలో శంఖుస్థాపన చేశాం. ఇంటి నిర్మాణం జరుగుతున్నది. మరో ప్లాటులో వైశాఖ మాసంలో శంఖుస్థాపన చేయాలనుకుంటున్నాము.

మే 6వ తేదీ నుంచి వైశాఖం మొదలు. మౌఢ్యం ప్రారంభమవుతుంది. శంఖుస్థాపన చేసిన ప్లాటులో నిర్మాణం నిరభ్యంతరంగా కొనసాగించవచ్చు. మూఢం, కర్తరి పాటింపులు లేవు. అయితే రెండో ప్లాటులో వైశాఖం 'సంపద'లిచ్చే మాసం అయినప్పటికీ, 'మౌఢ్యం' ప్రారంభదినాలు కాబట్టి అక్కడ శంఖుస్థాపన కూడదు.

పి.ప్రదీపురెడ్డి — చిత్తూరు

* వాస్తులో మంగళ, శుక్ర గ్రహ వివరాలు వున్నాయా?

ఖగోళ శాస్త్రం వాస్తులో భాగమే. మంగళుడు (అంగారకుడు), శుక్రుడు పేర్లే మంగళ, శుక్ర వారాలు. మంగళ, శుక్ర వారాలు శుభప్రదమైనవని అర్థం. ఆ రోజుల్లో పనులు చేయకూడదని ఏ శాస్త్రాలూ చెప్పలేదు.

డి.పాండురంగారావు — హైదరాబాద్

* దక్షిణం వైపు ప్రహరీ లేకుండా, హద్దు నిర్మాణం చేయవచ్చా?

ఉత్తరం ప్రహరీ వున్నప్పుడు దక్షిణమూ వుండి తీరాలి. హద్దు నిర్మాణాలు చేయకూడదు. నాలుగు వైపులా క్రింద, పైన నిర్మాణాల్లో తిరగడానికి స్థలం వుండి తీరాలి.

ఎస్.యశోదారెడ్డి — కడప

* 'ఏకపక్ష దిగ్బంధనం' అంటుంటారు? అంటే ఏమిటి?

చుట్టూ నడక స్థలాన్ని ముందు వైపు మాత్రం 'మూతవేసి' నడకను ఆపివేయడం, ప్రహరీ చేపట్టు లేకుండా పశ్చిమ దక్షిణాలలో హద్దు నిర్మాణాలు చేయడాన్ని 'ఏకపక్ష దిగ్బంధనం' అంటారు.

యు.సుబ్బరత్నమ్మ — హైదరాబాద్

* అశ్వనీ నక్షత్రం ఆమెది. ఆమె పేర యిల్లు రిజిస్ట్రేషన్ చేయించవచ్చా?

కోడలు ఆస్తికి వారసురాలైనపుడు, అబ్బాయి అలా చేయాలనుకుంటున్నప్పుడు మధ్యలో మీ ఆక్షేపణ ఎందుకు? అశ్వనీ నక్షత్రం, మేషరాశి వాళ్ల పేర ఆస్తి వుంటే అంత త్వరగా అన్యాక్రాంతం కాదు.

పి.అనూరాధ — గుంటూరు

* అల్లరి ఎక్కువ, తెలివి తక్కువ. గొడవలు ఎక్కువ, వచ్చే మార్కులు తక్కువ. వీడు బాగుపడతాడా స్వామీ?

అబ్బాయి సైకాలజీ ప్రకారం అతనికి 'కుజపీడ'. రుద్రాక్ష ధారణ సరైనది. 'పగడం' ధారణ కూడా ఈ పరిస్థితిలో మార్పు తెస్తుంది.

## కవిత

### " స్వప్న దృశ్యం "

లేత చిగురును స్పర్శిస్తే
ఎలా ఎలా వణుకుతుందో....

మంచు బిందువును చుంబిస్తే
ఎంతగా కరుగుతుందో....

అధరాలను అదుముకుంటే
చిత్రంగా మధువు చిలుకుతుందో....

కళ్లను కళ్లను కలిపేస్తే
ఎంత తీయని భాష ఊరుతుందో....

సెలఏరుకు పిలుపునిస్తే
వింత హరివిల్లై విరుస్తుందో....

ముసుగు మొగ్గను కదిలిస్తే
ఎన్ని సిగ్గులను విరజిమ్ముతుందో....

తొలిప్రేమను కలవరిస్తే
జలజలా వలపులు కురుస్తుందో....

వెన్నెల్లో రేయంతా తడిస్తే
ఏ అందాల సుందరి కళ్లు తెరుస్తుందో....

ఆకశాన నక్షత్రాన్ని వీక్షిస్తే
అరుణ గ్రహ అమ్మాయి ప్రత్యక్షమవుతుందో....

తేలిఆడే మేలిమబ్బును కుదిపితే
మనసుకు రెక్కలు తొడిగేస్తుందో....

భగవానుని భక్తిగా స్మరిస్తే
మానవ జన్మ ఎలా ప్లావితమౌతుందో....

– జయంపు కృష్ణ, నెల్లూరు.

# నెల్లూరులో తెల్లకిరోసిన్ రీసైక్లింగ్!

వివిధ పరిశ్రమలకు సరఫరా అవుతున్న తెల్ల కిరోసిన్‌ను వినియోగించిన అనంతరం రీసైక్లింగ్ చేసి బజారులో విక్రయించి లక్షలాది రూపాయలు గడిస్తున్నారు.

అధికారుల అవినీతి, పరిశ్రమల నిర్వాహకుల అక్రమాల కారణంగా లక్షలాది రూపాయలు ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుంది. నెల్లూరు నగరంలోని ఆటోనగర్ సమీపంలో భారీ స్థాయిలో తెల్ల కిరోసిన్ రీసైక్లింగ్ చేసి బయట మార్కెట్లలో విక్రయిస్తున్నారు. దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారు.

జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గుర్తింపు పొందిన ఆటోమొబైల్స్ కంపెనీలకు పరికరాలను శుభ్రం చేసే నిమిత్తం ప్రతి నెల తెల్ల కిరోసిన్ సరఫరా అవుతుంటుంది. ఈ తెల్ల కిరోసిన్‌తో యంత్ర పరికరాలను శుభ్రం చేసిన అనంతరం దీనిని ఇతర అవసరాలకు వినియోగించకుండా పారవేయాలి.

అయితే ఆటోమొబైల్స్ కంపెనీ నిర్వాహకులు ఆటోనగర్‌లో రహస్యంగా రీసైక్లింగ్ చేయించి బయట మార్కెట్లో లీటరు 20 రూపాయల వంతున విక్రయిస్తున్నారు. రీసైక్లింగ్ చేసిన కిరోసిన్‌ను పెట్రోల్, డీజిల్‌లో కలిపి కల్తీ చేస్తున్నారు. కల్తీ పెట్రోల్, డీజిల్ వినియోగించిన వాహనాలు అనతి కాలంలోనే మరమ్మత్తులకు గురవుతున్నాయి.

పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆటోమొబైల్స్ కంపెనీలకు పదివేలు, ఆర్టీసికి ఐదువేల లీటర్ల తెల్ల కిరోసిన్ ప్రతినెల సరఫరా అవుతుంటుంది. పౌరసరఫరాల శాఖ నుంచి తక్కువ ధరకు ఆటోమొబైల్స్ డీలర్లు, ఆర్టీసి యాజమాన్యం కొనుగోలు చేస్తారు.

ఆర్టీసి గ్యారేజీ యంత్రాలు, ఇతర అవసరాల నిమిత్తం వినియోగించిన తెల్ల కిరోసిన్‌ను ఆటోమొబైల్స్ డీలర్లు లీటరు ఐదు రూపాయల వంతున కొనుగోలు చేసి అనంతరం వివిధ రసాయనిక పదార్థాలు కలిపి రీసైక్లింగ్ చేయిస్తుంటారు.



రీసైక్లింగ్ చేసి మార్కెట్‌లో అమ్మకానికి సిద్ధం చేసిన కిరోసిన్ పీపాలు.

తెల్ల కిరోసిన్ సరఫరా చేసిన పౌరసరఫరాల శాఖ అధికారులు దీనిని దేనికోసం వినియోగిస్తున్నారో నిత్యం పర్యవేక్షణ చేయాల్సి వుంటుంది. సరఫరా చేసిన ఉద్దేశ్యానికి విరుద్ధంగా వ్యాపార నిమిత్తం వినియోగిస్తే అటువంటి డీలర్లపై చట్టపరంగా చర్యలు తీసుకొనే అవకాశం వుంది. అయితే ఈ శాఖ అధికారులు ఆటోమొబైల్స్ డీలర్లతో కుమ్మక్కై వారు ఏంచేసినా పట్టించుకోకుండా చేతులెత్తేస్తుంటారు.

ఫలితంగా రీసైక్లింగ్ చేసిన కిరోసిన్ విక్రయం ద్వారా ప్రభుత్వ ఆదాయానికి గండి పడడంతోపాటు, దీనిని ఉపయోగించినవారు నష్టపోవాల్సి వుంటుంది.

ఒకసారి వినియోగించిన తెల్ల కిరోసిన్‌ను మళ్ళీ రీసైక్లింగ్ చేసిన విషయం తెలియని వారు దీనిని కొనుగోలు చేసి ఇంటి అవసరాల కోసం స్టవ్‌కు వాడుతున్నారు. అయితే ఇది మామూలు కిరోసిన్ లాగా వెలగకపోవడంతో మోసపోయామని బాధపడుతున్నారు.

ఆటోనగర్‌లో రీసైక్లింగ్ వ్యాపారం చాలా రోజుల నుంచి రహస్యంగా జరుగుతున్న విషయం పౌరసరఫరాల శాఖ అధికారులతోపాటు పోలీసులకు కూడా తెలిసినా ఈ అక్రమాలకు పాల్పడుతున్న వారిపైగానీ, వ్యాపారాన్ని నిరోధించడానికిగానీ ప్రయత్నించడం లేదని ఆరోపణలున్నాయి.

రీసైక్లింగ్ చేసిన తెల్ల కిరోసిన్ వ్యాపారం వల్ల ఆటోమొబైల్స్ డీలర్లు ప్రతి సంవత్సరం పది లక్షల రూపాయల వరకు ఆదాయం గడిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి రీసైక్లింగ్ వ్యాపారాన్ని అరికట్టి దీనికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది.

సినిమా సమీక్ష

అల్లూరు రహీం

# పేరుగొప్ప బొమ్మన బ్రదర్స్ - చందన సిస్టర్స్ దిబ్బ

బొమ్మన బ్రదర్స్ - చందన సిస్టర్స్ చిత్రం పేరుకు... కథకు నక్కకు నాగలోకానికి వున్నంత 'దూరం వుంది. జనాన్ని ఆకర్షించను కాస్త తమాషా పేరు పెట్టిన 'యమగోల' ఫేం దర్శకుడు కథ, కథనంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదు. పదిహేను మందికి పైగా హాస్యనటులను పెట్టుకొని తాను అల్లుకున్న హాస్య సన్నివేశాలతో చిత్రం లాగించేస్తామన్న భ్రమతో చూడచక్కగా ఈ చిత్రాన్ని తీయలేక పోయాడు. పాతకాలం నాటి కథకు జోడించిన ముతక కామెడీకి సహజత్వాన్ని జత చేయకపోవడాన్ని హాస్య చిత్రమని సర్దుక పోవాలా? హీరోలను హీరోయిన్లు ఇష్టపడేందుకు కారణభూతంగా చూపే సన్నివేశాలు మరీ ఘోరంగా వున్నాయి. హీరోల తల్లితండ్రులు ఎన్ని వేషాలు మార్చింది ప్రేక్షకులకు తెలుస్తున్నా చిత్రంలోని పాత్రలు తెలుసుకోలేవు. చిత్రంలో ఆరు పాటలున్నాయి. ఇవి చాలవన్నట్లు మరో డజను పాత సినిమా పాటల కటౌట్లు వివిధ సన్నివేశాల్లో చూపిన తీరు వికటించింది. శ్రీలేఖ ఒకే మూసలో చిత్రాలకు సంగీతం అందించడం మానుకొంటే మంచిది. ప్రొడ్యూస్ ఓసారి పాటలో ఫర్జానా అందాలు; వానొస్తే వర్షాకాలం పాటలో కెమెరామెన్ విజయకుమార్ చూపిన ఎడారి అందాలు చూడాలనిపిస్తాయి. కథతోపాటు మాటలు వ్రాసిన వెలిగొండ శ్రీనివాస్ కలం అక్కడక్కడా బూతులు కక్కింది. బ్యాంక్ మేనేజర్ క్యాషియర్‌ను వుద్దేశించి డ్రాయర్‌లోంచి రెండు లక్షలు బయటకు తీ అంటే ఆమె సిగ్గేస్తుందనడం వంటి నాటు డైలాగులకు శ్రీనివాస్ స్వస్తి పలికితే మంచిది. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌ను ధర్మవరపు సుబ్రహ్మణ్యం అనుకరించగలడా? ఆయనకు ఈ తరహాలో లెన్తీ క్యారక్టర్ అనవసరం. చిత్రంలో సెకండ్ హీరోయిన్ రితిమ కంటే వ్యాంప్ డ్యాన్సరే బాగుందనాలి. ఇవివి సత్యనారాయణ సమర్పించిన చిత్రం కావడంతో ఆయన కుమారుడు నరేష్ క్యారక్టర్‌ను విస్తృత పరిచారు. కృష్ణభగవాన్ పాత్రను కుదించడంతోపాటు చిత్రంలో ఆయనకో పాట పెట్టేందుకు కూడా ప్రయత్నించలేదు. తెలుగు సినీపరిశ్రమలో కొత్త ప్రయోగాలతో చిత్రాలు తయారవుతున్న వేళ 80 దశకం నాటి కథతో బొమ్మన బ్రదర్స్ - చందన సిస్టర్స్ వంటి చిత్రాన్ని తీసి జనాన్ని చావబాదాలా శ్రీనివాసరెడ్డి గారు?



'బొమ్మన బ్రదర్స్ - చందన సిస్టర్స్' చిత్రంలో నృత్యకళాకారిణులతో కృష్ణభగవాన్, నరేష్.

ఇక కథలోనికి వెళ్తే దొంగతనాలు చేసే దంపతులు (తనికెళ్ల భరణి, కోవై సరళ), చందన మోహన్‌రావు (కోటశ్రీనివాసరావు) పర్సు కొట్టుకొస్తారు. దానిలోని మణిచందన(ఫర్జానా), సిరిచందన (రితిమ) ఫోటోలను చూసి రామచంద్ర (నరేష్), తులసిరామ్ (కృష్ణభగవాన్) మనసు పారేసుకొంటారు. అప్పటికే మణిచందన, సిరిచందనకు తుమ్మిడి బ్రదర్స్(జయప్రకాష్‌రెడ్డి) కుమారులతో నిశ్చితార్థమైపోయి వుంటుంది. రామచంద్ర, మణిచందనను భక్తితో; తులసిరామ్ సిరిచందనను సామాజిక సేవకు దన్న ముసుగులో దగ్గరవుతారు. పెళ్లి జరిగాక వీరి దొంగబుద్ధిని చందన మోహన్‌రావు గమనిస్తాడు. వీరిలో మార్పుకోసం ధర్మవరపు సుబ్రహ్మణ్యాన్ని అజమాయిషీ చేయను మేనేజర్‌గా నియమిస్తాడు. మోహన్‌రావు ఆస్తి కొట్టేయను రామచంద్ర, తులసిరామ్ రకరకాల ఎత్తులు వేస్తారు. వీటిని చిత్తుచేయను తుమ్మిడి బ్రదర్స్, పీటర్ (జీవా) కిడ్నాపులకు పూనుకొంటారు. హీరోయిన్లు తమను వంచించిన భర్తలను చంపేయమని కిల్లర్(రఘుబాబు)ను కలసి కోరుతారు. భార్యలు దూరమయ్యాక హీరోల మనసులు మారుతాయి. కిడ్నాపర్ల నుంచి తమ భార్యలు, తల్లితండ్రులను విడిపించుకోవడంతో చిత్రం ముగుస్తుంది.

తరువాయి 14వ పేజీలో

# ఐశ్వర్యతో ఇబ్బందులు



తమిళ దర్శకుడు శంకర్ వెండితెరకు పరిచయం చేసిన హీరోయిన్ ఐశ్వర్యరాయ్. ఆమె బాగా ఎదిగిన తర్వాత శంకర్ తాను ప్రతిష్టాత్మకంగా తీస్తున్న రోబోట్ చిత్రంలో ఆమెను హీరోయిన్ ఎంపిక చేసాడు. దీని కోసం ఆమె ఏకంగా నాలుగు కోట్ల రూపాయలు పారితోషికంగా తీసుకొందనే వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సుదీర్ఘ కాలం పడుతుందనే కారణంగా ఐశ్వర్య విముఖత చూపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ సినిమా షూటింగ్‌ను శంకర్ దేశ, విదేశాల్లో వివిధ ప్రాంతాల్లో తీయాలని అనుకుంటున్నాడు. అయితే ఐశ్వర్యకు సెక్యూరిటీ సమస్య ఎదురవుతుందనే కారణంగా ఈ ప్రాజెక్ట్ డిలే అవుతోందని కొందరంటున్నారు. పెళ్లయిన తర్వాత ఐశ్వర్య సెక్యూరిటీ బాగా పెరిగింది. షూటింగ్‌లో సిబ్బందిని తప్ప వేరేవారిని ఎవరినీ అనుమతించడం లేదు. ఈ క్రమంలో సుదీర్ఘ కాలం షూటింగ్ అంటే లేనిపోని తలనొప్పి వస్తుందని ఐశ్వర్య భావిస్తుందట. దీనివల్లే రాబోట్ షూటింగ్ ఆలస్యమైంది.

# బికినీలో కరీనా!



బెబో, తషాన్ చిత్రాల్లో కరీనాకపూర్ బికినీలో కనిపిస్తుందనే వార్తలు వెలువడ్డాయి. దీనికి తగినట్లుగా బెబో చిత్రంలో కరీనా బికినీ ధరించిన ఫోటోలు కొన్ని పత్రికల్లో వెలువడ్డాయి. కురచ దుస్తుల్లోనే కరీనా సెక్సీగా కనిపిస్తుంది. అటువంటిది బికినీలో కనిపిస్తుండే సరికి యువత ఉత్సాహానికి పట్టపగ్గాలులేవు. ఈ విషయమై కరీనా వివరణ ఇస్తూ నేను ఆ రెండు సినిమాల్లో అద్భుతమైన గ్లామర్‌తో కనిపిస్తాననేది వాస్తవమే. బికినీలో కేవలం ప్రమోషన్‌లో భాగంగా ధరించాను. ఈ సన్నివేశం సినిమాలో కనపడుతుందనే నమ్మకం లేదంది. వాల్‌పోస్టర్లపై, ఫ్లెక్సులపై అందాలను ప్రదర్శించి సినిమాలో లేకుండా చేస్తే ప్రేక్షకులు ఊరుకొంటారా?

# జల్సాతో సుడితిరిగింది



వెన్నెల చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన పార్వతిమెల్టన్ కసిరేపే చూపులతో ప్రేక్షకులను ఆకట్టుకొందిగానీ హిట్ లేకుండా పోయింది. మధుమాసం చిత్రంలో ఆధునిక యువతికి ప్రతిబింబంగా పార్వతి నటన అందరినీ ఆకట్టుకుంది. అందాల ఆరబోతకు సైతం ఆమె అభ్యంతరం చెప్పదు. ఇటీవల పవన్ కళ్యాణ్‌తో కలసి జల్సా చిత్రంలో నటించి మెప్పించింది. ఈ చిత్రంలో మెయిన్ హీరోయిన్ ఇలియానా కంటే పార్వతినే యువతను ఆకట్టుకొందంటున్నారు. ఈమధ్య అవకాశాలు లేక గోళ్లు గిల్లుకుంటున్న పార్వతిమెల్టన్‌కు 'జల్సా' తర్వాత ఆఫర్స్ బాగానే వస్తున్నాయి. పవన్‌కళ్యాణ్ తదుపరి చిత్రం 'పులి'లో హీరోయిన్‌గా పార్వతిమెల్టన్‌నే బుక్ చేయమన్నారట. ఈ చిత్రంతో ఇంకొన్ని చిత్రాలు ఆమె చేతికి రాబోతున్నాయి. అమెరికా వెళ్లను తట్టాబుట్టా సర్దుకోవాలనుకొన్నా పార్వతిని 'జల్సా' చిత్రం హైదరాబాద్‌లో నిలబెట్టిందనాలి.

# ముంబాయికి సదా!



తెలుగు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న సదా ఇప్పుడిప్పుడే వాస్తవాలు గ్రహిస్తుంది. జయం ద్వారా విజయవంతమైన కథానాయికగా గుర్తింపు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మను 'అపరిచితుడు' చిత్రం ఎక్కడికో తీసుకెళ్లింది. ఈ చిత్రం తర్వాత సదాను ఎవరూ అందుకోలేదని అందరూ భావించారు. అయితే ఈ చిత్రం సదా కెరీర్‌ను పెద్దగా మార్చలేదు. తెలుగుతోపాటు తమిళ చిత్రాల్లో నటించినప్పటికీ చెప్పుకోదగ్గ హిట్ లేకపోవడంతో బాలీవుడ్‌పై దృష్టిని సారించిన సదా ఇప్పుడు ఓ బాలీవుడ్ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. 'కాల్ బాలీ' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సదా సరసన నిఖిల్ ద్వివేదీ హీరోగా నటిస్తున్నారు. చూడాలి 'సదా' అదృష్టం ఎలా వుందో?

# ఏడిపిస్తున్న మల్లికా!



బాలీవుడ్‌లో హాట్‌బేబి మల్లికా షెరావత్ మరోసారి నిర్మాత, దర్శకులను ఏడిపించి వార్తలలోని వ్యక్తయ్యింది. స్టూడియో 18 అనే సంస్థ తీయబోయే ఓ సినిమాలో మల్లికాను హీరోయిన్‌గా ఎంపిక చేసుకున్నారు. దీనికిగానూ ఆమె కోటి రూపాయలు డిమాండ్ చేసినా ఇచ్చేందుకు వారు ఎటువంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. కానీ ఈ సినిమాకు కుందాన్‌షాను దర్శకుడిగా ఎంచుకున్నందుకు ఆమె కినుక వహించిందట. అంతేగాక కెమెరామెన్‌ను కూడా తను చెప్పిన వారినే తీసుకోవాలనే డిమాండ్ కూడా చేసిందట. దీంతో దర్శకుడు కుందన్ షాకు విపరీతమైన కోపం వచ్చింది. సినిమాటోగ్రాఫర్‌ను ఎంపిక చేసేందుకు ఆమె ఎవరు? అంటూ కోపంతో ఊగిపోయాడట. ఫలితంగా ఈ ప్రాజెక్ట్ కాస్త అటకెక్కింది. మల్లికా అడ్వాన్స్ తిరిగి ఇవ్వాలని స్టూడియో 18 వాళ్లు ఎన్ని ఫోన్స్ చేసినా, ఇమెయిల్స్‌ను పంపినా మల్లికా నుంచి సమాధానం రావట్లేదట. ఈ సంఘటన మల్లికా కెరీర్‌పై ప్రభావాన్ని చూపుతుందని బాలీవుడ్ జనాలు అంటున్నారు.





# సీమా 'టీ' రుచే వేరు

అరె ఛాయ్ చటుక్కున అతాగరా భాయ్... అంటూ తేనీరుపై సినీ కవి ఏకంగా ఒక పాటనే రాసి పారేశాడు. 'టీ'ని తాగని వారు, దాని రుచిని ఆస్వాదించని వారంటూ వుండరు. అలాంటి టీకి కేరాఫ్ అడ్రస్‌గా మారింది నెల్లూరు ట్రంకురోడ్డు లోని సీమా కేఫ్. నిత్యం జన ప్రవాహంతో రద్దీగా వుండే ఈ ప్రాంతంలో సీమా టీ షాపు అంటే తెలియని వారంటూ వుండరు. నిద్రగన్నేరు చెట్టు నీడన, వేడివేడిగా పొగలు కక్కుతూ వుండే ఈ టీని తాగుతూ ముచ్చట్లు చెప్పుకోవడం నెల్లూరీయులకు ఒక సరదా. ఉరుకుల పరుగుల జీవనంలో క్షణం తీరిక లేకుండా వుంటున్నా పొద్దున్నే అలా ట్రంకురోడ్డు దాకా నడచి వచ్చి సీమా టీ త్రాగందే చాలా మందికి పొద్దు గడవదంటే నిజంగా నిజం. తెల్లవారు జామునే తెరచి వుంచే ఈ షాపులో టీ త్రాగుతూ దుకాణాల మెట్లపై కూర్చొని పత్రికలు తిరగ వేయడం సర్వసాధారణం. ఇక్కడి టీ తాగి వెళ్లందే ఇంటిలో ఏమి తిన్నా రుచించదంటే ఎంతగా నెల్లూరీయులు సీమా టీతో అనుబంధం పెంచుకున్నారో అవగత మవుతుంది. ఓ కప్పుడు తేనీరు త్రాగడం, తేనీరు విందులు అనేవి ఒక ఫ్యాషన్. ఇప్పుడవి సర్వ సాధారణమైనాయి. యువకులు, కళాకారులు, రాజకీయనాయకులు, విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నివర్గాల ప్రజలు ఉదయం, సాయంత్రం సీమా టీ సెంటర్ వద్ద చేరి నిద్రగన్నేరు చెట్టు నీడన సేదతీరుతూ, టీని త్రాగుతూ కబుర్లాడుకోవడం నిత్యం జరిగే కార్యక్రమం. గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీయులు, సినీ విశ్లేషకులు, తదితర అన్ని విషయాల గురించి ఇక్కడ వాడివేడిగా చర్చలు జరుగుతుంటాయి. 1969-70 ప్రాంతంలో కర్నాటక సరిహద్దు ప్రాంతం నుంచి వచ్చిన ఖుర్షీద్ అహ్మద్, వారి కుటుంబ సభ్యులు సీమా టీ కేఫ్‌ను స్థాపించారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు నెల్లూరీయుల ఆదరాభిమానాలు పొంది కేరాఫ్ అడ్రస్‌గా మారిందంటే అతిశయోక్తి కాదు. ఇక్కడ టీ త్రాగుతూ స్నేహితులతో పిచ్చాపాటీగా మాట్లాడిన ఎందరో రాజకీయాలలో ఉన్నత స్థితికి చేరుకొని వున్నారు. ఈ 'టీ' అంగడి కారణంగా ఆ ప్రాంతాన్ని సీమా సెంటర్ అని పిలువబడుతున్నది.

# మినీ ఫ్యాన్లకు మంచి డిమాండ్

ప్రజలందరికీ చిరపరచితమైన పేరు ఫ్యాన్. ఎండాకాలం, వానాకాలం అనే తేడా లేకుండా, రుతువులతో సంబంధం లేకుండా పేదవారి దగ్గర్నుంచి, ధనవంతుల వరకు ప్రతి ఒక్కరూ వినియోగించే వస్తువు ఫ్యాన్. విద్యుత్ సౌకర్యం లేనప్పుడు మనుషుల సహాయంతో పంకాలను వాడేవారు. అటు ఇటు ఇరు ప్రక్కల మనుషులు చేతి సహాయంతో వింజామరలను కదిలిస్తుంటే చల్లని గాలి వచ్చేది. రాజులు, జమీందార్లు తదితరులు ఇలాంటి వాటిని వాడేవారు. రోజులు మారాయి. అన్ని చోట్ల విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. పల్లె, పట్టణం, పేద, ధనిక అన్న తేడా లేకుండా అందరికీ అందుబాటులో వున్న పరికరంగా మారింది ఫ్యాన్. ఫ్యాన్ల తయారీలో మొదట్లో ఒకటి రెండు రకాలే వచ్చినా సాంకేతిక రంగంలో మార్పులు చోటు చేసుకోవడం వల్ల పలు రకాల మోడల్స్ అందుబాటులోకి వచ్చాయి. ఏ కాలంలోనైనా వినియోగించుకొనే అవకాశం వుండటంతో అన్ని వర్గాల ప్రజలు ఈ ఫ్యాన్లను వాడుతున్నారు. టేబుల్‌ఫ్యాన్లు, సీలింగ్ ఫ్యాన్లు, పెడస్టల్‌ఫ్యాన్లు ఇలా రకరకాల పేర్లతో విభిన్న మోడల్స్‌లో కొన్ని దశాబ్దాలుగా దేశంలోని పలు ప్రాంతాల్లో ఫ్యాన్లు రాజ్యమేలుతున్నాయి. మిగతా కాలమాన పరిస్థితులలో ఎలా వున్నా, వేసవి వచ్చిందంటే చాలు ముందుగా గుర్తుకు వచ్చేది ఫ్యాన్లే. కూలర్లు, ఏసీలను ఎండాకాలంలో ఎలా కొనుగోలు చేస్తారో అలాగే ఫ్యాన్లలోనూ కొత్త రకాలను కొంటుంటారు వినియోగదారులు. వ్యాపార, వాణిజ్య వర్గాలు ఇతరత్రా వ్యాపకాల్లో వుండేవారి కోసం షాపుల వద్ద, కౌంటర్ల ముందు పెట్టుకొనేందుకు వీలుగా ప్రత్యేకంగా రూపొందించబడి వున్నాయి మినీ ఫ్యాన్లు. చిన్న రెక్కలు కల్గి బాక్స్‌లాగా వుండే ఈ ఫ్యాన్లు టేబుల్‌పై పెట్టుకొని వినియోగించుకొనేందుకు ఎంతో సౌకర్యంగా వుండటంతోపాటు గోడకు తగిలించుకొనేందుకు అనువుగా వుండడం, చల్లదనాన్ని ఇస్తుండడంతో మండే ఎండలు, ఉక్కపోత నుంచి బయట పడేందుకు, చల్లని వాతావరణాన్ని కోరుకొనేవారు ఈ మినీఫ్యాన్లను కొనుగోలు చేస్తున్నారు. వీటికి డిమాండ్ వుండడంతో పలురకాల్లో వివిధ ధరల్లో ఈ మినీ ఫ్యాన్లు దొరుకుతున్నాయి.




# గోలీ సోడాకు కష్టాలు!

సోడా సోడా గోలీసోడా.... ఈ పేరు వింటేనే మండు వేసవిలో గుర్తుకు వచ్చే చల్లని పానీయం. ఎండ వేడిమికి గొంతు తడుపుకొనేందుకు మంచి నీళ్లు తాగినా, గోలీసోడా తాగితే వుండే హాయి మరెందులోనూ వుండదంటే అతిశయోక్తి కాదు. గోలీసోడాలో నిమ్మకాయ, ఉప్పు వేసుకొని తాగినట్లయితే వుండే మజా అంతా ఇంతా కాదు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు గోలీసోడాకు ఎంతో డిమాండ్ వుండేది. తోపుడు బండ్లపై సోడాలను పెట్టుకొని వీధివీధిలో సోడా వ్యాపారులు దర్శన మిచ్చేవారు. బండిపై జనపనారతో చేసిన పట్టకప్పి దానిని, నీటితో తడుపుతూ వుంటుండంతో సోడా చల్లగా వుండేది. ఒకటిన్నర రూపాయికే గోలీసోడా వస్తుండడంతో పాటు, రుచికరంగా వుండడంతో గోలీసోడాను ఎక్కువ మంది త్రాగేవారు. ఎలాంటి కెమికల్స్, రంగులు కలిపి వుండక పోవడం కూడా వీటిని తాగేందుకు మరో కారణంగా చెప్పవచ్చు. ఇళ్లలోనే ఈ సోడాలను తయారుచేసి అమ్మేవారు. కాలక్రమేణా పలు రకాల శీతల పానీయాలు మార్కెట్‌లోకి రావడంతో గోలీసోడా వ్యాపారులకు పెద్ద దెబ్బ తగిలింది. పలు రకాల రుచులతో అందిస్తున్న కంపెనీల కూల్ డ్రింక్స్ ధాటికి సోడా వ్యాపారులు చితికిపోయారు. సోడాబండినే నమ్ముకొని అనేక సంవత్సరాలుగా బతుకు బండి ఈడుస్తున్న అనేక కుటుంబాలు వీధుల పాలయ్యాయి. ఉదయగిరి చుట్టు ప్రక్కల ప్రాంతాలతోబాటు ప్రకాశంజిల్లా నుంచి పలువురు సోడా బండ్ల వ్యాపారం చేసుకొంటూ నెల్లూరుకు వచ్చి స్థిరపడి పోయారు. యువత అంతా పెద్ద కంపెనీల శీతలపానీయాలు, ఐస్‌క్రీమ్స్ వైపు మళ్లడంతో గోలీసోడా తాగే వారి సంఖ్య పలుచబడిపోయింది. గతంలో నగరంలో ఎక్కడ చూసినా అధిక సంఖ్యలో కనిపించిన సోడాబండ్ల వ్యాపారులు ప్రస్తుతం ఒక్కరిద్దరు ఆసుపత్రుల వద్ద చిన్న చిన్న బండ్లపై సోడాలను విక్రయిస్తూ కాలం గడుపుతున్నారు.



Registered : RN 1156/57
No. PLG / NL / 9 - 8 / 06


### మేయర్ తొలగింపు ఇష్టమే కాని...

# ఎందుకోసమని చెప్పడమే కష్టం!

నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ భవితవ్యం ఏమిటి? మేయర్ శ్రీమతి పులిమి శైలజను పదవి నుంచి తొలగిస్తారా? అసలు కార్పొరేషన్‌నే రద్దు చేస్తారా?

మేయర్ తొలగింపు కోసం ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి కఠోర తపస్సు చేస్తున్నాడు. అందుకోసం ఆయన ఎక్కని గడప లేదు; పట్టుకుని, బ్రతిమలాడని గడ్డం లేదు. ముఖ్యమంత్రి మీద విపరీతమైన వత్తిడి తెస్తున్నాడు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. ఆదాల ప్రభాకర్ రెడ్డిని ప్రాధేయ పడుతున్నాడు. ఆరునూరైనా, నూరు ఆరైనా పులిమి శైలజ మేయర్ కుర్చీలో కూర్చోవడానికి లేదని హఠం పట్టి వున్నాడు. ఎప్పటికప్పుడు మూడు నాలుగు రోజుల్లోనే పనై పోతుందని చెప్తున్నాడు. ఇటువంటి ముహూర్తాలు ఇప్పటికి ఎన్నో గడిచి పోయాయి.

అయితే వివేకానందరెడ్డి ఒక్కడి ముచ్చట తీర్చడం కోసం ముఖ్యమంత్రి ఇంత కీలక నిర్ణయం తీసుకుంటాడా? జిల్లా రాజకీయాలలో ఆనం సోదరుల మాటకు ముఖ్యమంత్రి కొంత విలువ ఇస్తున్న మాట నిజం. తలిమా ఎమ్మెల్యేల కంటే ఆనం రామనారాయణ రెడ్డికి ఆయన ఎక్కువగా చనువు ఇస్తున్నాడు. రేపటి ఎన్నికలలో జిల్లాలో పార్టీ గెలుపు బాధ్యత పెట్టాలనే ఉద్దేశం అందుకు కారణం కావచ్చు. అంత మాత్రాన, వారు ముచ్చట పడుతున్నారనే ఏకైక కారణంతో, స్వంత పార్టీకి చెందిన ఒక మహిళా మేయర్‌ను పదవి నుంచి తొలగించే సాహసం ముఖ్యమంత్రి చేస్తాడా? దానివల్ల కలిగే పరిణామాలకు ఎవరు బాధ్యత తీసుకుంటారనే ఆలోచన ఆయనలో కలగదా?

మేయర్ తొలగింపు విషయంలో రెండు కోణాలున్నాయి. మొదటిది సాంకేతికం, రెండవది రాజకీయం. మేయర్ పదవి అలంకార ప్రాయమైనది. కార్యనిర్వాహక అధికారాలేవీ వుండవు. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ హోదాలో నిర్ణయాలు తీసుకోవడమే తప్ప, మేయర్‌గా ఏ పని చేయడానికి అవకాశం లేదు. కార్పొరేషన్ పరిపాలనా బాధ్యత మొత్తం కమీషనర్ మీద ఆధారపడి వుంటుంది. అందువల్ల సాంకేతికంగా మేయర్ తొలగింపు న్యాయసమీక్షలో నిలబడదు. ఆర్థిక పరమైన కారణాలు కానీ, సమావేశాలు నిర్వహించక పోవడం వంటి కారణాలు కానీ చూపించి పదవి నుంచి తొలగించాలి. అవి రెండూ ఇక్కడ వీలు కావు. ప్రభుత్వం తెగబడి ఏదో ఒక కుంటిసాకు చూపించి తొలగింపు ఉత్తర్వు జారీ చేసినా, హైకోర్టు వంటి న్యాయస్థానాలు దాన్ని ఆమోదించే పరిస్థితి లేదు. ఇక మిగిలిన దారి, మొత్తంగా కార్పొరేషన్‌ను రద్దు చేయడం. ప్రభుత్వం తలచుకుంటే అందుకు తగిన అవకాశాలు చట్టంలో లభిస్తాయి. అయితే అది కూడా న్యాయ సమీక్షకు నిలబడే పరిస్థితి లేదు. కోర్టులు ఒక్క కలం పోటుతో ప్రభుత్వ ఉత్తర్వును కొట్టి పారేస్తాయి. గతంలో ఆ సాదృశ్యాలు చాలా వున్నాయి.

రాజకీయంగా కూడా నెల్లూరు మేయర్ తొలగింపు కాంగ్రెస్ పార్టీకి అనుకూలం కాదు. మేయర్ పులిమి శైలజ పట్ల ప్రజలలో వ్యతిరేకత లేదు. ఆమె అంత చురుకైన రాజకీయవాది కూడా కాదు. ఇటువంటి కీలక నిర్ణయాలు తీసుకున్నప్పుడు, ఎన్నికల వాతావరణం నెలకొనివున్న పరిస్థితిలో, ప్రజలకు ఏదో ఒక వివరణ ఇవ్వక తప్పదు. ఎందుకోసం పులిమి శైలజను తొలగించామని చెప్తుంది కాంగ్రెస్ పార్టీ? ఎమ్మెల్యే దగ్గర కూడా అందుకు సరైన హేతువు లేదు. తనకు ఇష్టురాలైన కార్పొరేటర్ భానుశ్రీని ఆ పదవిలో కూర్చోబెట్టి మురిసి పోవాలన్నది ఆయన ముచ్చట. అది బయటకు చెప్పలేరు. భానుశ్రీ కోసం కార్పొరేషన్ రద్దు చేశామంటే జనం నోట్లో పూస్తారు. రాజకీయంగా అంతకంటే మించిన కారణం ఏమీ చూపిస్తారు?



మేయర్‌ను తొలగించమంటూ ముఖ్యమంత్రిని కలసి వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు.

కాంగ్రెస్ ఆ ప్రకటన చేయలేదు.

కొరవ 14వ పేజీలో

హృదయ పూర్వక కృతజ్ఞతలు












జలం జీవకోటికి ప్రాణాధారం....
ఉదయగిరి ప్రజలకు నీటి సిరులిచ్చిన రాజశేఖరరెడ్డికి సాష్టాంగ నమస్కారం....

సమస్యల కొలిమిగా ఉన్న ఉదయగిరిని సస్యశ్యామలం చేయడానికి
అపర భగీరథుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి గారు
29-04-2008 తేది సీతారాంసాగర్ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేసి పరిపాలనాపరమైన
అనుమతి మంజూరు చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఉదయగిరి దుర్గంపై శ్రీ కృష్ణదేవరాయలు కాలం నాటి రాజసం, నవాబుల పాలనలోని
ఔన్నత్యం మళ్ళీ వేళ్ళూనుకునేలా అభివృద్ధి పనులు మంజూరు చేసి, మెట్టప్రజల మదిలో
దేవుడై, జనం కన్న కలలకు కార్యరూపం ఇస్తున్న ఆంధ్రజాతి రత్నం రాజశేఖరరెడ్డి గారి
సారథ్యం పదికాలాలు పచ్చగా ఉండాలని నిండు హృదయంతో అందరం ఆశీర్వదిద్దాం.



మేకపాటి చంద్రశేఖరరెడ్డి
శాసనసభ్యులు, ఉదయగిరి.

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.